GV MALL
shop & celebrate
TELANGANA | ANDHRAPRADESH | KARNATAKA

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్పోర్ట్ ఎడిషన్
Evening 6PM

సంపుటి (Volume): 1 ✦ సంచిక (Issue): 100 ✦ Published From: నంద్యాల (Nandyal) ✦ పేజీలు 3 ✦ https:www.prajarepublic.com ✦ వెల - 1/-
గురువారం 13 నవంబర్ 2024
RNI No: APTEL/2023/87888
Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole

## శ్రీ వారికి ఆదికేశవులనాయుడి మనవరాలు భారీ విరాళం

శ్రీవారికి తితిదే మాజీ ఛైర్మన్, దివంగత డీకే ఆదికేశవులనాయుడు మనవరాలు చైతన్య భారీ విరాళం అందించారు.



తిరుమల, నవంబర్ 14 ( రిపబ్లిక్ న్యూస్): శ్రీవారికి తితిదే మాజీ ఛైర్మన్, దివంగత డీకే ఆదికేశవులనాయుడు మనవరాలు చైతన్య భారీ విరాళం అందించారు. సుమారు రూ.2కోట్ల విలువైన స్వర్ణ వైజయంతీ మాలను తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు చేతులమీదుగా అందజేశారు. ఈ ఆభరణాన్ని ఉత్సవమూర్తులకు తితిదే అలంకరించనుంది. శుక్రవారం తిరుచానూరు పద్మావతీ అమ్మవారికి మరో వైజయంతీమాలను తేజస్వీ విరాళంగా అందజేయనున్నారు.

## డిప్యూటీ స్పీకర్ గా బాధ్యతలు చేపట్టిన రఘురామ

శాసనసభ డిప్యూటీ స్పీకర్ ఎన్నికైన రఘురామకృష్ణరాజు ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టారు..



అమరావతి, నవంబర్ 14 ( రిపబ్లిక్ న్యూస్): శాసనసభ డిప్యూటీ స్పీకర్గా ఎన్నికైన రఘురామకృష్ణరాజు ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టారు. దీంతో ఆయన డిప్యూటీ స్పీకర్గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రఘురామను చంద్రబాబు, పవన్, అయ్యన్నపాత్రుడు అభినందించారు. అనంతరం తెదేపా, జనసేన, భాజపా ఎమ్మెల్యేలు స్పీకర్ స్థానం వద్దకు వెళ్లి ఆయనకు అభినందనలు తెలిపారు.

# శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించారు :మండలిలో మంత్రి లోకేశ్ ఫైర్

గతంలో శాసనసభ సాక్షిగా తన తల్లిని వైకాపా సభ్యులు అవమానించారని మంత్రి లోకేశ్ అన్నారు. బడ్జెట్ సమావేశాల మూడో రోజు ఆయన శాసనమండలిలో మాట్లాడారు.

గతంలో శాసనసభ సాక్షిగా తన తల్లిని వైకాపా సభ్యులు అవమానించారని మంత్రి లోకేశ్అన్నారు. బడ్జెట్ సమావేశాల మూడో రోజు ఆయన శాసనమండలిలో మాట్లాడారు. సీఎం చంద్రబాబును ఉద్దేశించి వైకాపా సభ్యులు చేసిన వ్యాఖ్యలపై లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



అమరావతి, నవంబర్ 14 ( రిపబ్లిక్ న్యూస్): ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా చంద్రబాబు సభకు వచ్చారు. సింహంలా సింగిల్ నిలబడ్డారు. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించిన తర్వాతే.. ఆవేదనతో ఆయన ప్రతిజ్ఞ చేసి వెళ్లిపోయారు. తెదేపా నేతలపై మళ్లీ ఇవాళ అసభ్యకర పోస్టులు చేస్తున్నారు. మాట్లాడాలనుకుంటే మేమూ మాట్లాడగలం. ఏనాడూ జగన్ కుటుంబం గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఆ రోజు నా తల్లిని అవమానించింది మీకు గుర్తుకు రాలేదా? అప్పుడు అన్ని మాట్లాడిన జగన్ ఇప్పుడు సభకు ఎందుకు రావడం లేదు. నాల్లిని అవమానించిన వారికి ఎన్నికల్లో టికెట్లు ఎలా ఇచ్చారు" అని లోకేశ్ నిలదీశారు.

## అసెంబ్లీకి వెళ్లనప్పుడు మీకూ, మాకూ తేడా లేదు: జగన్ వ్యాఖ్యలపై షర్మిల ఫైర్

వైకాపా అధ్యక్షుడు జగన్ ను ఉద్దేశించి ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల మరోసారి ఆగ్రహం వ్యక్తంచేశారు.



అమరావతి, నవంబర్ 14 ( రిపబ్లిక్ న్యూస్): వైకాపా అధ్యక్షుడు జగన్ ను ఉద్దేశించి ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల మరోసారి ఆగ్రహం వ్యక్తంచేశారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్పై జగన్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఓట్ షేర్ తక్కువని.. కాంగ్రెస్ కు అస్థిత్వమే లేదన్నారని.. 38 శాతం ఓట్ షేర్ వచ్చినా వైకాపా సభ్యులు అసెంబ్లీకి ఎందుకు వెళ్లడం లేదని షర్మిల నిలదీశారు. "అసెంబ్లీకి వెళ్లనప్పుడు మీకూ, మాకూ తేడా లేదు. ఇప్పుడు ఎన్నికలకు వెళ్లండి.. ఎవరు ఇన్సిగ్నిఫికెంటో తెలుస్తుంది. ప్రజలు మీకు ఓట్లేసింది.. ఇంట్లో కూర్చోవడానికి కాదు. ప్రతిపక్షం కాకపోయినా 11 మంది ప్రజాపక్షం అనిపించుకోండి. ఇప్పటికీ అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకుంటే రాజీనామాలు చేయండి" అని షర్మిల డిమాండ్ చేశారు. బుధవారం జగన్ నిర్వహించిన మీడియా సమావేశంలో అసెంబ్లీకి వెళ్లకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్న షర్మిల డిమాండు విలేకరులు ప్రస్తావించగా.. 'నా సోదరి గురించి ఇక్కడ మాట్లాడొద్దు.. వారికి 1.7% ఓట్ షేర్ మాత్రమే ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్కు అస్థిత్వమే లేదు. వారి గురించి మాట్లాడాల్సిన అవసరం లేదు' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో షర్మిల స్పందించారు.

## 'ఆర్ఆర్ఆర్'లా రఘురామకృష్ణరాజు సంచలనాలు సృష్టించాలి: చంద్రబాబు

ఆర్ఆర్ఆర్ సినిమాలో నాటు నాటు పాట ఎంత పాపులర్ అయ్యిందో.. రఘురామకృష్ణరాజు రచ్చబండ ప్రోగ్రాం రాజకీయాల్లో అంత పాపులర్ అయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.



అమరావతి, నవంబర్ 14 ( రిపబ్లిక్ న్యూస్): 'ఆర్ఆర్ఆర్' సినిమాలో నాటు నాటు పాట ఎంత పాపులర్ అయ్యిందో.. రఘురామకృష్ణరాజు రచ్చబండ ప్రోగ్రాం రాజకీయాల్లో అంతే పాపులర్ అయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. డిప్యూటీ స్పీకర్గా రఘురామకృష్ణరాజు బాధ్యతలు చేపట్టిన తర్వాత అసెంబ్లీ లో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా రఘురామకు సీఎం చంద్రబాబు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. తెలుగుబిడ్డగా పంచెకట్టులో వచ్చిన రఘురామ.. స్పీకర్ స్థానానికి నిండుతనం తీసుకొచ్చారని చంద్రబాబు కొనియాడారు. కొత్త బాధ్యతలో రఘురామను చూస్తుంటే సంతోషం కలుగుతోందన్నారు.పోరాట యోధుడు రఘురామ.."ఒకే రోజులో ఫిర్యాదు, ఎఫ్ఐఆర్, అరెస్టు మూడూ జరిగాయి. శుక్రవారం అరెస్టు చేస్తే కోర్టు ఉండదు కాబట్టి జైల్లో పెట్టొచ్చని కుట్ర చేశారు. పోలీసు కస్టడీలో ఉన్న రఘురామపై దాడి చేయడం దారుణం. లాఠీలు, రబ్బర్ బెల్టులతో అరికాళ్లపై కొట్టారు. కొట్టినట్టు కోర్టులో చెబితే కస్టడీకి వచ్చినప్పుడు చంపేస్తామని బెదిరించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు పంపి వైద్య పరీక్షలు చేయాలని కోర్టు చెప్పింది. ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లకుండా నివేదికను తారుమారు చేసేందుకు యత్నించారు. వైద్యపరీక్షల నివేదిక కోర్టులో సమర్పించేందుకు ఆలస్యం చేశారు. రఘురామను తీసుకురావాలని కోర్టు చెబితే తీసుకెళ్లకుండా మొరాయించారు. చివరికి హైదరాబాద్ మిలిటరీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేశారు. ఆ నాటి సీఎం.. రఘురామకృష్ణరాజును పోలీసులతో కొట్టించి, ఆ దృశ్యాలను సెల్ఫోన్లో చూసి పైశాచిక ఆనందం పొందారు. రఘురామ ఎంపీగా పనిచేసిన ఐదేళ్లలో నియోజకవర్గానికి రానియ్యకపోతే.. రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రజలకు దగ్గరయ్యారు. పోరాట యోధుడిగా గెలిచిన రఘురామను అభినందిస్తున్నా" అని చంద్రబాబు అన్నారు.

## రేవంత్.. కుట్రలకు ఎవరూ భయపడరు: కేటీఆర్

'ఏదో ఒక కేసులో ఇరికించి నన్ను అరెస్టు చేస్తారని ఎప్పుడో తెలుసు' అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.



హైదరాబాద్, నవంబర్ 14 ( రిపబ్లిక్ న్యూస్): 'ఏదో ఒక కేసులో ఇరికించి నన్ను అరెస్టు చేస్తారని ఎప్పుడో తెలుసు' అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. రైతుల గొంతుకైనందుకు అరెస్ట్ చేస్తే గర్వంగా జైలు కెళ్తానన్నారు. 'కుట్రలకు భయపడేవాళ్లు ఎవరూ లేరు.. అరెస్ట్ చేస్కో రేవంత్రెడ్డి' అని సవాల్ విసిరారు."ఓటేసిన పాపానికి వారి భూములను కాజేయాలనుకోవడం కుట్ర కాదా? అల్లుడు, అన్న కోసం.. రైతన్న నోట్లో మట్టికొట్టడం కుట్ర కాదా? 9 నెలలుగా రైతుల జీవితాలను రోడ్డున పడేయడం కుట్ర కాదా? మర్లపడ రైతులు ఎదురు తిరిగినందుకు చిత్రహింసలు పెట్టారు." అని కేటీఆర్ ఆరోపించారు.

## దేశానికే తెలంగాణ రోల్ మోడల్ కాబోతోంది: భట్టి విక్రమార్క


అధికారం కోల్పోయినప్పుడల్లా భారాస నేతలు ప్రజలను రెచ్చగొడుతున్నారని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క



హైదరాబాద్, నవంబర్ 14 ( రిపబ్లిక్ న్యూస్): అధికారం కోల్పోయినప్పుడల్లా భారాస నేతలు ప్రజలను రెచ్చగొడుతున్నారని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అన్నారు. ప్రభుత్వ వైఫల్యం ఏంటో కేటీఆర్ చెప్పాలని ప్రశ్నించారు. హైదరాబాద్లో మీడియాతో భట్టి మాట్లాడారు. "నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడమే ప్రభుత్వ వైఫల్యమా? రైతు రుణమాఫీ చేయడం వైఫల్యమా? ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెట్టడం ప్రభుత్వ వైఫల్యమా? ఫార్మా క్లస్టర్స్ విస్తరణను వ్యతిరేకించడం బుద్ధి తక్కువ పని. కక్ష పూరిత రాజకీయాలకు మేం వ్యతిరేకం. ప్రతిపక్షంగా భారాస తన పాత్ర పోషించిందా? ఉన్న ప్రభుత్వాన్ని కూల్చడంపైనే ఆ పార్టీ దృష్టి పెట్టింది. కులగణన చేస్తామని మాట ఇచ్చాం. దాని ప్రకారం చేసి చూపిస్తున్నాం. ఇది విప్లవాత్మక నిర్ణయం.. రాష్ట్రాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుంది. దేశానికి తెలంగాణ రోల్ మోడల్ కాబోతుంది. అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకునే ప్రశ్నలు తయారు చేశాం" అని భట్టి విక్రమార్క అన్నారు.

## ఫోన్ ట్యాపింగ్తో నాకు సంబంధం లేదు: చిరుమర్తి లింగయ్య


ఫోన్ ట్యాపింగ్ కేసు లో భారాస నేత, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విచారణకు హాజరయ్యారు.



హైదరాబాద్, నవంబర్ 14 ( రిపబ్లిక్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసులో భారాస నేత, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విచారణకు హాజరయ్యారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పినట్లు తెలిపారు."ఈనెల 9న నాకు నోటీసులు ఇచ్చారు. చిన్న విషయాన్నీ పెద్దగా చూస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ తనకు సంబంధం లేదు. కేసులో ఇద్దరు వ్యక్తుల నంబర్లు కావాలన్నారు. ప్రచార సమయంలో అదనపు ఎస్పీ (సస్పెండెడ్) తిరుపతన్నతో మాట్లాడిన మాట వాస్తవం. మదన్రెడ్డి, రాజు నంబర్లు అడిగారు.. నేను బిజీగా ఉండటం వల్ల నా పక్కన ఉన్నవాళ్లు మెసేజ్ పెట్టారు. అంతేకానీ ట్యాపింగ్తో నాకు సంబంధం లేదు. పోలీసులు వాళ్ల దగ్గర ఉన్న ఆధారాలతో నన్ను పిలిచి విచారించారు.. నేను సమాధానం చెప్పాను. విచారణకు ఎప్పుడు పిలిచినా వస్తాను." అని చిరుమర్తి లింగయ్య అన్నారు.

## ఉపాధి కల్పన ఆధారంగా పరిశ్రమలకు ప్రోత్సాహకాలు: మంత్రి టీజీ భరత్

2024-29 మధ్య కాలంలో రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్నామని పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు.



అమరావతి, నవంబర్ 14 ( రిపబ్లిక్ న్యూస్): 2024-29 మధ్య కాలంలో రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్నామని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఏపీ పారిశ్రామికాభివృద్ధి పాలసీ 4.0ను టీజీ భరత్ శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన సభలో మాట్లాడారు."జగన్ పాలన కారణంగా పారిశ్రామికవేత్తలు ఏపీని ఉత్తర కొరియాతో పోల్చారు. అధికారంలోకి వస్తూనే పీపీఏలను రద్దు చేయటం వల్ల ఏపీకి వచ్చిన అపప్రద ఇది. ఇటీవల దుబాయ్ లో జరిగిన పారిశ్రామికవేత్తల సదస్సులో ఏపీ సానుకూలతల గురించి వివరించా. గతంలో హైదరాబాద్ను అభివృద్ధి చేసిన చంద్రబాబు మళ్లీ ఏపీలో అధికారంలో ఉన్నారని తెలియజేశా. ప్రత్యేకించి రూ.83వేల కోట్ల విదేశీ పెట్టుబడులు ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 5 లక్షల ఉద్యోగాలతో పాటు, 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయబోతున్నాం. ఏరోస్పేస్, ఈవీలు, బయోటెక్నాలజీ, పునరుద్పాదక విద్యుత్, సెమీకండక్టర్ పరిశ్రమలు ఏపీకి తీసుకొచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నాం. పోర్టులకు దగ్గరగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే రవాణా వ్యయం తగ్గుతుంది. అందుకే అక్కడ ప్రత్యేక కారిడార్ లు ఏర్పాటు చేస్తున్నాం.ఇప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంగా మార్చుకున్నాం. ఎంఎస్ఎంఈలను బలోపేతం చేయడం కూడా ఈ పాలసీ లక్ష్యం. నాలుగు కేటగిరీలుగా పరిశ్రమల్ని వర్గీకరించి ప్రోత్సాహకాలు అందించాలని నిర్ణయించాం. ఉపాధి కల్పన ఆధారంగా పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యం. కర్బన రహిత పరిశ్రమలకు, తొలుత ఏర్పాటు చేసే 200 పరిశ్రమలకు కూడా ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయి" అని మంత్రి వివరించారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం



# సిరిసిల్లలో దంపతుల అనుమానాస్పద మృతి

అనుమానాస్పద రీతిలో దంపతులు మృతిచెందిన ఘటన సిరిసిల్లలో చోటుచేసుకుంది.



**సిరిసిల్ల , నవంబర్ 14 ( రిపబ్లిక్ న్యూస్):** అనుమానాస్పద రీతిలో దంపతులు మృతిచెందిన ఘటన సిరిసిల్లలో చోటుచేసుకుంది. శాంతినగర్కు చెందిన ముదాం వెంకటేశ్ (40), వసంత (36) పట్టణ శివారులోని వ్యవసాయ పొలాల వద్ద విగతజీవులుగా కనిపించారు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. భార్యను కట్టెతో కొట్టి హతమార్చి ఆ తర్వాత భర్త పురుగు మందుతాగినట్లు అనుమానిస్తున్నారు. మృతులకు కుమార్తె వర్షిణి, కుమారుడు అజిత్ ఉన్నారు.

# విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నిక నోటిఫికేషన్ రద్దు

విజయనగరం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు జారీ చేసిన నోటిఫికేషన్ను కేంద్ర ఎన్నికల సంఘం రద్దు చేసింది.




**ఢిల్లీ, నవంబర్ 14 ( రిపబ్లిక్ న్యూస్):** విజయనగరం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు జారీ చేసిన నోటిఫికేషన్ ను కేంద్ర ఎన్నికల సంఘం రద్దు చేసింది. ఏపీ హైకోర్టు ఉత్తర్వుల మేరకు నోటిఫికేషన్ ను రద్దు చేస్తూ ఈ మేరకు ఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుపై మండలి చైర్మన్ అనర్హత వేటు వేశారు. మండలి చైర్మన్ నిర్ణయాన్ని రఘురాజు హైకోర్టులో సవాల్ చేశారు. మండలి చైర్మన్ నిర్ణయాన్ని తప్పుబట్టిన ఉన్నత న్యాయ-స్థానం.. అనర్హత వేటు చెల్లదని తీర్పు ఇచ్చింది. అతను ఎమ్మెల్సీగా కొనసాగొచ్చని తీర్పు ఇచ్చింది. దీంతో ఉపఎన్నిక నోటిఫికేషన్ ను రద్దు చేస్తున్నట్లు ఈసీ ప్రకటించింది.

# తెదేపాలో చేరిన పలువురు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు

ప్రముఖ పారిశ్రామికవేత్త, వైకాపా ప్రభుత్వంలో మాజీ సలహాదారుగా పనిచేసిన ఎస్. రాజీవ్ కృష్ణ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో తెదేపాలో చేరారు.



**ఉండవల్లి, నవంబర్ 14 ( రిపబ్లిక్ న్యూస్):** ప్రముఖ పారిశ్రామికవేత్త, వైకాపా ప్రభుత్వంలో మాజీ సలహాదారుగా పనిచేసిన ఎస్.రాజీవ్ కృష్ణ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో తెదేపాలో చేరారు. రాజీవ్ కృష్ణతో జడ్పీటీసీ, ఎంపీటీసీలు కూడా పార్టీలో చేరారు. వీరందరికీ పసుపు కండువాలు కప్పి మంత్రి నారా లోకేష్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. బూతులకు, అసభ్యకర పోస్టులకు వైసీపీ ఒక మోడల్. ప్రజా వ్యతిరేక విధానాలతో ఆ పార్టీ 11 స్థానాలకు పడిపోయింది. భాష ప్రధానం. ప్రజలు మనపై పవిత్ర బాధ్యత పెట్టారు. అసెంబ్లీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు లేకపోయినా ప్రజాసమస్యల పరిష్కా-రమే ఏకైక అజెండాగా పనిచేస్తున్నాం. నేనే రాజు, నేనే మంత్రి అనుకోకూడదు. నేతలు స్థానికంగా అందరినీ సమన్వయం చేసుకుని పనిచేయాలి అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# శిథిల బడి

హొళగుంద మండల పరిధిలోని సమ్మతగేరిలో ప్రాథమిక పాఠశాల పాత భవనం ప్రమాదకరంగా మారింది.దశాబ్దాలుగా ఎంతో మంది పిల్లల అక్కడ పాఠాలు చదివారు. ప్రస్తుతం శిథిలావస్థకు చేరి కూలే స్థితిలో ఉంది.



**హొళగుంద , నవంబర్ 14 ( రిపబ్లిక్ న్యూస్):** హొళగుంద మండల పరిధిలోని సమ్మతగేరిలో ప్రాథమిక పాఠశాల పాత భవనం ప్రమాదకరంగా మారింది. దశాబ్దాలుగా ఎంతో మంది పిల్లల అక్కడ పాఠాలు చదివారు. ప్రస-్తుతం శిథిలావస్థకు చేరి కూలే స్థితిలో ఉంది. పదేళ్ల కిందట పాఠశాల గ్రామ శివారులో కొత్త భవనం నిర్మించారు. అప్పటి నుంచి పాత భవనాన్ని పూర్తిగా వదిలేయడంతో చుట్టూ గోడలు బీటలు వారి ప్రమాదకరంగా మారింది. రహదారి పక్కనే ఉండటంతో స్థానికులు రాకపోకలు సాగించే సమయంలో గోడలు కూలితే ప్రాణాపాయం తప్పదని ఆందోళన చెందుతున్నారు. డిసెంబరులో మారెమ్మ అవ్వ దేవర ఉత్సవం నిర్వహించనున్నారు. చుట్ట పక్కల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఉత్సవానికి తరలివస్తుంటారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# జగన్ ను జీవితాంతం జైలులో ఉంచినా తప్పులేదు: విష్ణుకుమార్ రాజు

రుషికొండ ప్యాలెస్లో విలాస వస్తువులు చూస్తే.. ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందేనని భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్రాజు అన్నారు.



**అమరావతి, నవంబర్ 14 ( రిపబ్లిక్ న్యూస్):** రుషికొండ ప్యాలెస్లో విలాస వస్తువులు చూస్తే.. ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందేనని భాజపా శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్రాజు అన్నారు. ప్రజాధనం దుర్వినియోగం తీరు చూస్తే ఏమనాలో అర్థం కావడం లేదన్నారు. గురువారం అసెంబ్లీలో రుషికొండ ప్యాలెస్పై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు."తలుపుల కోసం రూ.31 లక్షలు, బాత్రూమ్లో కమోడ్ కోసం రూ.11 లక్షలు వినియోగించారు. రుషికొండ ప్యాలెస్లో వాడినంత ఖరీదైన ఫర్నిచర్ నేనెక్కడా చూడలేదు" అని విష్ణుకుమార్రాజు ఆవేదన వ్యక్తం చేశారు. రుషికొండపై అధికార దుర్వినియోగానికి జగన్ను జీవితాంతం జైలులో ఉంచినా తప్పులేదని వ్యాఖ్యానించారు. పర్యాటక భవనాల ముసుగులో నిర్మాణాలు అతిపెద్ద ఆర్థిక కుంభకోణమన్నారు. తెదేపా ఎమ్మెల్యే రఘురామ్ మాట్లాడుతూ రుషికొండ నిర్మాణాలను జగన్ కట్టుకున్న రాజకీయ సమాధిగా పరిగణించాలన్నారు. ఆ నిర్మాణాలను కూల్చివే-యకుండా నియంత కట్టుకున్న విలాస భవనాలు ఇవి అని ప్రజలకు తెలిసేలా వారిని సందర్శనకు అనుమతించాలని ప్రభుత్వానికి సూచించారు.

# ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా రఘురామ ఏకగ్రీవ ఎన్నిక

ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఎన్నికయ్యారు.



**అమరావతి, నవంబర్ 14 ( రిపబ్లిక్ న్యూస్):** ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్గా ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఎన్నికయ్యారు. ఈ మేరకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. ఈ పదవికి ఒక్క నామినేషనే దాఖలు కావడంతో రఘురామ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.రఘురామ 2019 ఎన్నికల్లో నరసాపురం లోక్సభ స్థానం నుంచి వైకాపా తరపున గెలిచారు. తర్వాత కొద్ది రోజుల్లోనే వైకాపా ప్రభుత్వంపై తిరుగుబాటు జెండా ఎగరేశారు. అప్పటి సీఎం జగన్కు సింహస్వప్నంగా తయారయ్యారు. రచ్చబండ పేరుతో ఎప్పటికప్పుడు.. అధికార పార్టీ నేతల అవినీతి, అక్రమాలను ఎండగట్టారు. దీంతో ఆగ్రహించిన వైకాపా ప్రభుత్వం ఆయనపై రాజద్రోహం కేసు నమోదు చేసి, కస్టడీలో చిత్రహింసలు పెట్టింది. జగన్ వ్యవహారాలపై మాట్లాడటం మొదలు పెట్టినప్పటి నుంచి ఆయన్ను వైకాపా పెద్దలు రాష్ట్రంలోకి అడుగుపెట్టనీయకుండా వెంటాడారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ.. పోలీసులను ఆయనపైకి ఉసిగొల్పారు. ఆ సమయంలో ఆయన అధిక సమయం దిల్లీకే పరిమితమ-య్యారు. 2024 ఎన్నికలకు ముందు వైకాపాకు రాజీనామా చేసి తెదేపాలో చేరిన రఘురామ.. ఉండి నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. రఘురామకృష్ణరాజు తనను గతంలో చిత్రహింసలకు గురి చేసిన పోలీసులపై గుంటూరులో ఫిర్యాదు చేశారు. ఈ కేసులో అప్పటి ముఖ్యమంత్రి జగన్ తో పాటు పోలీసు ఉన్నతాధికారులు నిందితులుగా ఉ న్నారు. మరోవైపు జగన్ అక్రమాస్తుల కేసుపై విచారణ వేగవంతం చేయాలని, తెలంగాణ హైకోర్టు నుంచి మార్చాలని సుప్రీంకోర్టులో రఘురామ న్యాయపోరాటం చేస్తున్నారు.

# వర్రా రవీందర్ రెడ్డి పై మరో ఎస్సీ, ఎస్టీ కేసు

పులివెందులకు చెందిన వైకాపా సామాజిక మాధ్యమ కార్యకర్త, 'సోషల్ మీడియా సైకో'గా పేరొందిన వర్రా రవీందర్ రెడ్డి పై మరో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైంది.



**నందలూరు, నవంబర్ 14 ( రిపబ్లిక్ న్యూస్):** పులివెందులకు చెందిన వైకాపా సామాజిక మాధ్యమ కార్యకర్త, 'సోషల్ మీడియా సైకో'గా పేరొందిన వర్రా రవీందర్ రెడ్డి పై మరో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైంది. అతడి పాటు వైకాపా సోషల్ మీడియా కన్వీనర్ సజ్జల భార్గవరెడ్డి, అర్జున్రెడ్డిపైనా ఎస్సీ, ఎస్టీ, ఐటీ, బీఎన్ఎస్ చట్టాల కింద కేసులు నమోదు చేశారు. పవన్పై అసభ్యకర పోస్టులు పెట్టిన వర్రా రవీంద్రరెడ్డిని ప్రశ్నిస్తే.. కులం పేరుతో దూషించినట్లు సిద్ధవటం మండలానికి చెందిన దళితుడు వెంకటాద్రి నందలూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అంతకుముందు అదే జిల్లాలోని మరో పీఎస్ లోనూ వర్రాపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైంది.

# సంగారెడ్డి జిల్లాలో దారుణం.. నడిరోడ్డుపై తల్లీకుమారుడి హత్య

సంగారెడ్డి జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. తల్లీకుమారుడిని నడిరోడ్డుపై ఓ వ్యక్తి హతమార్చాడు.



**గుమ్మడిదల, నవంబర్ 14 ( రిపబ్లిక్ న్యూస్):** సంగారెడ్డి జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. తల్లీకుమారుడిని నడిరోడ్డుపై నాగరాజు అనే వ్యక్తి కత్తితో పొడిచి హతమార్చాడు. గుమ్మడిదల మండలం బొంతపల్లిలో ఈ ఘటన జరిగింది. మృతులను సరోజాదేవి (50), అనిల్ (30)గా గుర్తించారు. ఆరు నెలల క్రితం తన రెండున్నరేళ్ల కుమారుడి మృతికి కారణమని భావిస్తూ కక్ష పెంచుకుని ఈ ఘాతుకానికి పాల్పడినట్లు సమాచారం. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు.

# ఏపీ శాసనమండలిలో 'సోషల్' రచ్చ..

## వైకాపా వాయిదా తీర్మానం తిరస్కరణ

శాసనమండలిలో ప్రజల సమస్యలపై ప్రస్తావించాల్సింది పోయి.. ఆందోళన చేస్తారా? అని వైకాపా సభ్యులను ఉద్దేశించి మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు.



**అమరావతి, నవంబర్ 14 ( రిపబ్లిక్ న్యూస్):** శాసనమండలిలో ప్రజల సమస్యలపై ప్రస్తావించాల్సింది పోయి.. ఆందోళన చేస్తారా? అని వైకాపా సభ్యులను ఉద్దేశించి మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. జగన్ తల్లి, చెల్లిని.. చదవలేని భాషలో పోస్టులు పెడితే.. వారికి వత్తాసు పలుకుతారా? అని ప్రశ్నించారు. గురువారం సభ ప్రారంభమైన తర్వాత సోషల్ మీడియా కార్యకర్తల అరెస్టుల అంశంపై చర్చించాలని వైకాపా తీర్మానం ఇచ్చింది. దీనిని మండలి చైర్మన్ మోషేను రాజు తిరస్కరించారు. దీంతో వైకాపా సభ్యులు నిరసనకు దిగారు. ఛైర్మన్ పోడియాన్ని చుట్టుముట్టి ఆందోళన చేశారు. వైకాపా సభ్యుల ఆందోళన మధ్యే మండలిలో ప్రశ్నోత్తరాలు కొనసాగించారు.

# వైకాపా నేత గౌతమ్ రెడ్డిపై

## రౌడీషీట్ ఎందుకు క్లోజ్ చేశారో తేలుస్తాం: విజయవాడ సీపీ

బ్లేడ్ బ్యాచ్ గంజాయి బ్యాచ్లపై కఠినంగా ముందుకెళ్తున్నట్లు విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు తెలిపారు. విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.



**అమరావతి, నవంబర్ 14 ( రిపబ్లిక్ న్యూస్):** బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్లపై కఠినంగా ముందుకెళ్తున్నట్లు విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు తెలిపారు. విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.కోట్ల విలువైన స్థలం కొల్లగొట్టేందుకు వైకాపా నేత, ఫైబర్నెట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గౌతమ్ రెడ్డి కిరాయి హత్యకు ప్రణాళిక వేసినట్లు విచారణలో తేలిందన్నారు. గౌతమ్రెడ్డిపై హత్య సహా 43 కేసులు నమోదైనట్లు తెలిపారు. అతడిపై గతంలో రౌడీషీట్ నమోదైందని.. అయితే, అది ఎందుకు మూసివేశారో పరిశీలిస్తామని చెప్పారు. గౌతమ్రెడ్డిపై నమోదైన కేసులన్నింటిపైనా విచారణ చేస్తామన్నారు. "స్థలం విషయంలో నకిలీ దస్త్రాలతో గౌతమ్రెడ్డి మోసగించినట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఉమామహేశ్వరశాస్త్రి ఇచ్చిన ఫిర్యాదుపైనా చర్యలు తీసుకుంటున్నాం. ఈ కేసు సంబంధించి ఐదుగురు పరారీలో ఉన్నారు. గాలించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. నలుగురు దొరికారు.. అనిల్ను పట్టుకోవాల్సి ఉంది. అనిల్కు కూడా పృథ్వీరాజ్ నుంచి కాల్స్ ఉన్నాయి. సాంకేతిక ఆధారాలన్నీ సేకరించి విచారణ చేస్తున్నాం. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఊరుకునేది లేదు. రౌడీలు ఇష్టారాజ్యంగా చేస్తామంటే వదిలే ప్రసక్తే లేదు" అని సీపీ స్పష్టం చేశారు.కేసు నేపథ్యమిదీ..పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. సత్యనారాయణపురం శివాలయం వీధికి చెందిన గందూరి ఉమామహేశ్వరశాస్త్రి తల్లి పేరిట లక్ష్మీనగర్లో స్థలం కొని, 2014లో రిజిస్టర్ చేశారు. తమ స్థలాన్ని గౌతమ్ రెడ్డి ఫోర్జరీ పత్రాలతో కబ్జా చేశారని ఉమామహేశ్వరశాస్త్రి ఆరోపిస్తున్నారు. ఈ స్థలంపై వీరిద్దరి మధ్య ఏడేళ్లుగా వివాదం నడుస్తోంది. గౌతమ్రెడ్డి విజయవాడ కార్పొరేషన్ అనుమతి తెచ్చి ఈ స్థలంలో గ్రౌండ్ ఫ్లోర్, రెండు అంతస్తులు నిర్మించారు. 2017లో శాస్త్రి ఫిర్యాదు మేరకు సత్యనారాయణపురం ఠాణాలో గౌతమ్ రెడ్డిపై కేసు పెట్టారు. ఆయన హైకోర్టుకెళ్లి స్టే తెచ్చుకున్నారు. కబ్జా, అక్రమ నిర్మాణంపై శాస్త్రి ఎడతెగని న్యాయ పోరాటం చేశారు. చివరకు రెండో అంతస్తు కూల్చేందుకు అధికారులు ఉపక్రమించగా.. వైకాపా నేత హైకోర్టుకు వెళ్లి 4 వారాల వరకు యథాతథ స్థితి ఆదేశాలు తెచ్చుకున్నారు. ఈ స్థలం విలువ దాదాపు రూ.10 కోట్లని అంచనా.

# సినీనటి శ్రీ రెడ్డిపై కృష్ణా జిల్లా గుడివాడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది.

సినీనటి శ్రీరెడ్డిపై కృష్ణా జిల్లా గుడివాడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది.



**అమరావతి, నవంబర్ 14 ( రిపబ్లిక్ న్యూస్):** సినీనటి శ్రీరెడ్డిపై కృష్ణా జిల్లా గుడివాడ పోలీస్టేషన్లో కేసు నమోదైంది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోం మంత్రి అనితలపై అసభ్యకర రీతిలో పోస్టులు పెట్టారంటూ మచిలీపట్నం తెదేపా సోషల్ మీడియా కన్వీనర్ నిర్మల ఫిర్యాదు చేశా-రు. ఈ మేరకు గుడివాడ పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు శ్రీరెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ.. రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి.. అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశా-ారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, అనితలపై ఆమె ప్రవర్తించిన తీరు జుగుప్సాకరంగా ఉందంటూ.. సీఐకి ఫిర్యాదు పత్రం అందజేశా-రు. ఇప్పటికే శ్రీరెడ్డిపై తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం గ్రామీణంలో కేసు నమోదైన సంగతి తెలిసిందే.

# నాంపల్లిలో కారు బీభత్సం.. నిందితుడిని చితకబాదిన స్థానికులు

నాంపల్లి రెడ్ హిల్స్ నీలోఫర్ కేఫ్ వద్ద కారు బీభత్సం సృష్టించింది. జనాలపైకి కారు దూసుకెళ్లడంతో పలువురికి గాయాలయ్యాయి.



**హైదరాబాద్, నవంబర్ 14 ( రిపబ్లిక్ న్యూస్):** నాంపల్లిలోని రెడ్ హిల్స్ నీలోఫర్ కేఫ్ వద్ద కారు బీభత్సం సృష్టించింది. జనాలపైకి కారు దూసుకెళ్లడంతో పలువురికి గాయాలయ్యాయి. మద్యం మత్తులో కారు నడిపిన వ్యక్తిని స్థానికులు చితకబాదారు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## చరిత్రలో నేటి ప్రత్యేకత


బాలల దినోత్సవం


జవహర్‌లాల్ నెహ్రూ


ఫ్రెడరిక్ బాంటింగ్


బౌత్రోస్ బౌత్రోస్ ఘలీ


వంకాయల నరసింహం


చార్లెస్


యండమూరి వీరేంద్రనాథ్


సి.కె.నాయుడు


ఆర్.విద్యాసాగర్‌రావు

- **1949:** బాలల దినోత్సవం
- **1889:** భారతదేశ మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జననం (మ.1964).(చిత్రంలో)
- **1891:** కెనడాకు చెందిన వైద్యుడు, వైద్య శాస్త్రవేత్త, ఇన్సులిన్ సహ ఆవిష్కర్త ఫ్రెడరిక్ బాంటింగ్ జననం (మ.1941).
- **1922:** ఐక్యరాజ్య సమితికి 6వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన బౌత్రోస్ బౌత్రోస్ ఘలీ జననం.
- **1931:** సంగీత విద్వాంసుడు వంకాయల నరసింహం జననం.
- **1948:** వేల్స్ యువరాజు చార్లెస్ జననం.
- **1948:** రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు యండమూరి వీరేంద్రనాథ్ జననం.
- **1967:** భారత క్రికెట్ జట్టు మాజీ క్రీడాకారుడు సి.కె.నాయుడు మరణం (జ.1895).
- **2020:** నీటి రంగ నిపుణులు ఆర్.విద్యాసాగర్‌రావు జయంతి పురస్కరించుకొని తెలంగాణ నీటిపారుదల దినోత్సవం

# అమెజాన్‌లో 'సిటడెల్: హనీ బన్నీ' హవా.. జాన్వీకపూర్ పోస్టుకు స్పందించిన సమంత

**సమంత తాజా వెబ్ సిరీస్ 'సిటడెల్: హనీ బన్నీ' అమెజాన్‌లో టాప్లో కొనసాగుతోంది. దీనిపై ప్రశంసలు కురిపిస్తూ జాన్వీకపూర్ పోస్ట్ పెట్టారు.**



సమంత, వరుణ్ ధావన్ నటించిన వెబ్ సిరీస్ 'సిటడెల్: హనీ బన్నీ'. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సిరీస్ మంచి ఆదరణను సొంతం చేసుకుంది. దీంతో విడుదలైన నాటి నుంచి అమెజాన్లో ట్రెండింగ్లో కొనసాగుతోంది. తాజాగా ఈ సిరీస్ ఓ ఘనతను సొంతం చేసుకుంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధికమంది వీక్షించిన సిరీస్ గా నిలిచింది. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన ఈ సిరీస్ ప్రపంచవ్యాప్తంగా 200 దేశాల్లో ప్రసారమవుతోంది. భారత్ తో పాటు అమెరికా, ఇటలీ, ఆస్ట్రేలియా, కెనడా, బ్రెజిల్తో సహ మొత్తం 150 దేశాల్లో 'సిటడెల్: హనీ బన్నీ' టాప్లో ఉంది. దీని గురించి దర్శకులు మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్ట్ పూర్తిచేయడం ఓ సవాలుగా అనిపించిందన్నారు. దీనికి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ లభించడం ఆనందంగా ఉందని. దీనివెనక ఎంతోమంది కృషి ఉందని తెలిపారు. ఇక ఈ సిరీస్ విడుదలైన నాటినుంచి సినీ ప్రముఖులు దీనిపై ప్రశంసలు కురిపిస్తూనే ఉన్నారు. తాజాగా బాలీవుడ్ నటి జాన్వీకపూర్ దీనిని ప్రశంసించారు. 'ప్రపంచవ్యాప్తంగా సిటడెల్ తుపాను ఏర్పడింది. దీనికి వస్తోన్న ఆదరణ చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉంది. మీ కష్టానికి తగిన ప్రతిఫలం లభించింది' అని అన్నారు. ఈ పోస్టు సమంత షేర్ చేసి థ్యాంక్స్ చెప్పారు. మరోవైపు దీని పార్ట్2 కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రెండో భాగాన్ని సినిమాగా తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. ప్రస్తుతం ఇది చర్చల దశలో ఉంది. త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకోనున్నారు.

రిపబ్లిక్ సినిమా CINEMA

# ఆ కామెడీ షోతో మాకు సంబంధాల్లేవు: సల్మాన్ ఖాన్ టీమ్

**బాలీవుడ్ కమెడియన్ కపిల్ శర్మ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తోన్న 'ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో'తో తమకు ఎలాంటి సంబంధం లేదని సల్మాన్ ఖాన్ టీమ్ ప్రకటించింది.**



బాలీవుడ్ కమెడియన్ కపిల్ శర్మవ్యాఖ్యాతగా వ్యవహరిస్తోన్న 'ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో'తో తమకు ఎలాంటి సంబంధం లేదని హీరో సల్మానాఖాన్ టీమ్ స్పష్టతనిచ్చింది. గత కొన్ని రోజులుగా వస్తోన్న కథనాల్లో ఎలాంటి నిజం లేదని తెలిపింది. ఈమేరకు స్టేట్మెంట్ రిలీజ్ చేసింది.ఎన్నోఏళ్ల నుంచి ప్రసారమవుతోన్న కపిల్ శర్మ కార్యక్రమానికి ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ ఉంది. ప్రస్తుతం ఇది ప్రముఖ ఓటీటీ సంస్థ నెటిక్స్ వేదికగా ప్రసారమవుతోంది. ఇటీవల జరిగిన ఓ ఎపిసోడ్లో విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ లెగసీని తక్కువ చేసేలా చూపించారని పేర్కొంటూ బొంగోభాషి మహాసభ ఫౌండేషన్ వారు లీగల్ నోటీసులు పంపించారు. ఈనేపథ్యంలోనే సల్మానాఖాన్ టీమ్కు కపిల్ శర్మ షోతో సంబంధాలు ఉన్నాయంటూ వార్తలు వచ్చాయి. దీనిపై నటుడి టీమ్ స్పష్టతనిచ్చింది. అందులో ఎలాంటి నిజం లేదని తెలిపింది. "సల్మాన్ ఖాన్, ఆయనకు చెందిన ఎస్కేటీవీ లీగల్ నోటీసులు అందుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. అందులో నిజం లేదు. అవన్నీ అవాస్తవాలు మాత్రమే. ఎందుకంటే మేము నెటిక్స్లో ప్రసారమవుతోన్న ది గ్రేట్ ఇండియన్ కపిల్ షోతో మమేకం కాలేదు" అని పేర్కొంది. ఇక సినిమాల విషయానికి వస్తే.. సల్మాన్ఖాన్ ప్రస్తుతం 'సికిందర్' కోసం వర్క్ చేస్తున్నారు. తమిళ దర్శకుడు ఎ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్నారు. సాజిద్ నడియాడ్వాలా నిర్మాత. సల్మాన్ సరసన అందాల నాయిక రష్మిక కనిపించనుంది. ఇటీవల ఈ సినిమా చిత్రీకరణ హైదరాబాద్లో జరిగింది. వచ్చే ఈద్కు ఇది విడుదల కానుంది.

రిపబ్లిక్ స్పోర్ట్స్ SPORTS

# ఏ తండ్రైనా రోహిత్లానే చేస్తాడు.. ప్రాక్టీస్ ను ఆపని కెప్టెన్!

**రోహిత్ శర్మ ముంబయిలో ప్రాక్టీస్ చేస్తున్న ఫొటోలు సోషల్ మీడియాలో కొత్త చర్చకు దారితీశాయి. వ్యక్తిగత కారణాలతో ఆసీస్ కు వెళ్లని భారత కెప్టెన్ ఇక్కడ సాధన చేయడంతో అభిమానుల్లో ఆశలు చిగురించాయి.**



ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్ కోసం భారత జట్టు ఇప్పటికే అక్కడికి చేరుకుంది. కానీ, కెప్టెన్ రోహిత్ శర్మ మాత్రం వ్యక్తిగత కారణాలతో ఆసీస్కు వెళ్లలేదు. అతడి భార్య రెండో కాన్పు నేపథ్యంలో భారత్లోనే ఉండాలని రోహిత్ నిర్ణయించుకున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా అతడు ముంబయిలో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్నట్లుగా ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. హిట్మ్యాన్ పీఆర్ టీమ్ ఆ ఫొటోలను పోస్టు చేయడం గమనార్హం. దీంతో రోహిత్ తొలి టెస్టుకు అందుబాటులో ఉండేందుకు ప్రయత్నిస్తున్నాడని.. అక్కడ చేయాల్సిన ప్రాక్టీస్ను ముంబయిలో చేస్తున్నట్లు అభిమానులు చర్చించుకుంటున్నారు. అయితే, ఇప్పటికీ రోహిత్ ఆసీస్ వెళ్లేదెప్పుడో తెలియని పరిస్థితుల్లోనే ఉంది. "రోహిత్ ఆసీస్ రాకకు సంబంధించి ఏ సమాచారం లేదు. వ్యక్తిగత కారణాలతో అతడు దూరంగా ఉన్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో అందరు తండ్రుల మాదిరిగానే రోహిత్ చేస్తున్నాడు. అతడి భార్య, కుటుంబంతో కలిసి ఉన్నాడు. అదే సమయంలో టెస్టు సిరీస్ కోసం సన్నద్ధమవడంలో ఎలాంటి నిర్లక్ష్యం చూపించడం లేదు. అవకాశం దొరికినప్పుడల్లా ముంబయిలో సాధన చేస్తున్నాడు" అని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. ఒకవేళ రోహిత్ తొలి టెస్టును మిస్ అయితే అతడి స్థానంలో బుమ్రా సారథిగా వ్యవహరిస్తాడు. ఇప్పటికే ఈవిషయంపై ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ స్పష్టత ఇచ్చిన సంగతి తెలిసిందే. రోహిత్ గైర్హాజరీలో యశస్వి జైస్వాల్తో కలిసి అభిమన్యు ఈశ్వరన్ లేదా కేఎల్ రాహుల్లో ఒకరు ఇన్నింగ్స్ను ప్రారంభించే అవకాశం లేకపోలేదు. శుక్రవారం నుంచి భారత్ ఏతో టీమ్ ఇండియా ఇంట్రాస్క్వాడ్ వార్మప్ మ్యాచ్ ఆడనుంది. నవంబర్ 22న పెర్త్ వేదికగా తొలి మ్యాచ్ ప్రారంభం కానుంది. అక్కడి పరిస్థితులకు అలవాటుపడేలా వాకా స్టేడియంలో పిచ్ను సిద్ధం చేయించుకున్నట్లు సమాచారం.

## హోమ్ డెకరేషన్

# నెయ్యిని ఎక్కువ కాలం తాజాగా ఉంచే సూపర్ చిట్కాలు.. ఇవి ఫాలో అయితే చాలు..

**చలికాలంలో నెయ్యి తినడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి. బోలెడు ప్రయోజనాలు ఉండటంలో చాలా మంది నెయ్యిని ఎక్కువగా కొంటుంటారు. లేదా ఇళ్లలోనే తయారు చేసుకుంటారు. అయితే, ఎక్కువ మొత్తంలో నిల్వ చేయడంలో చాలా మందికి సమస్యలు ఎదరవుతున్నాయి.**





చాలా మంది ఇళ్లలో నెయ్యిని వాడతారు. వేడి వేడి అన్నంలో పచ్చడితో పాటు కాస్త నెయ్యి వేసుకుని తింటే వచ్చే ఆ మజానే వేరు. ఇక, వంటల్లో మంచి ఫ్లేవర్, టేస్ట్ రావడానికి నెయ్యి వాడుతుంటారు. నెయ్యితో చేసిన స్వీట్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. భలే టెస్ట్ ఉంటాయి. ఇక, చిన్న పిల్లలకు నెయ్యిని తినిపిస్తే మంచిదంటారు పెద్దలు. నెయ్యితో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. నెయ్యిలో పోషకాలు మెండుగా ఉంటాయి. నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. నెయ్యిలో విటమిన్ ఎ, డి,కె,ఇ, ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. చలికాలంలో నెయ్యి తినడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి. బోలెడు ప్రయోజనాలు ఉండటంలో చాలా మంది నెయ్యిని ఎక్కువగా కొంటుంటారు. లేదా ఇళ్లలోనే తయారు చేసుకుంటారు. అయితే, ఎక్కువ మొత్తంలో నిల్వ చేయడంలో చాలా మందికి సమస్యలు ఎదురవుతున్నాయి. అలాంటి వారి కోసం నెయ్యి చాలా కాలం పాటు తాజాగా, రుచిగా ఉండేలా కొన్ని సులభమైన చిట్కాలను అందిస్తున్నాం. వాటిపై ఓ లుక్కేయండి.

### కిచెన్ క్యాబినెట్‌లో నెయ్యి ఎలా ఉంచాలి..



నెయ్యిని గది ఉష్ణోగ్రత వద్ద వంటగది క్యాబినెట్‌లో నిల్వ చేసుకోవచ్చు. ఇందుకోసం గాలి చొరబడని, తేమ బారిన పడని జాడీలు లేదా గాజు పాత్రలు ఎంపిక చేసుకోవాలి. వీటిలో నిల్వ చేయడం వల్ల 9 నెలలు నెయ్యి తాజాగా, ఫ్రెష్‌గా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. నెయ్యి షెల్ఫ్‌లో ఉండేలా చూసుకోవాలి. ప్లేసులు మార్చుతూ ఉండే నెయ్యి పాడయ్యే ప్రమాదముంది. ఒకే చోట ఉంచితే.. ఎక్కువ కాలం పాటు నిల్వ చేయవచ్చు.

### ఫ్రిజ్‌లో నెయ్యిని ఇలా ఉంచండి..



మీరు జార్‌లో కాకుండా ఓపెన్‌గా నెయ్యిని పెట్టాలనుకుంటే.. ఫ్రిజ్‌లో నిల్వ చేయడం మంచిది. దీంతో.. ఏడాది పాటు నెయ్యి తాజాగా ఉంటుంది. రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన నెయ్యి ఘనీభవిస్తుంది. దీంతో నెయ్యిని వాడటం కష్టంగా ఉంటుంది. ఇలాంటప్పుడు నెయ్యి వాడే సమయంలో ఎక్కువ సేపు కరగపెట్టకుండా ఉండాలంటే సింపుల్ చిట్కా ఫాలో అవ్వాలి. నెయ్యి వాడే రెండు గంటల ముందు నెయ్యిని ఫ్రిజ్‌లో నుంచి తీసి బయట పెట్టండి. దీంతో.. నెయ్యి ఈజీగా కరుగుతుంది.

### ఫ్రీజర్‌లో నెయ్యి నిల్వ చేసే చిట్కాలు..



మీరు ఫ్రీజర్‌లో ఒక నెల పాటు నెయ్యిని మాత్రమే స్టోర్ చేయండి. ఇలా ఎక్కువ ఉంచడం వల్ల అది మరీ ఎక్కువగా ఘనీభవించవచ్చు. అందుకే.. ఫ్రీజర్‌లో పెట్టే ముందు.. సరైన లేబుల్స్, తేదీలు రాసి ఉంచాలని గుర్తించుకోండి. చిన్న చిన్న గాజు పాత్రల్లో మాత్రమే స్టోర్ చేసి ఫ్రీజర్‌లో పెట్టాలి. పెద్ద పెద్ద వాటిలో పెడితే.. వాటిని అడ్డంగా పెట్టాల్సి ఉంటుంది. దీంతో.. నెయ్యి దెబ్బ తినే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

### పెద్ద పాత్రల్లో నెయ్యి..



నెయ్యిని స్టోర్ చేసే కంటైనర్ లేదా గాజు పాత్రను తరుచుగా ఓపెన్ చేయడం, ఆ తర్వాత క్లోజ్ చేయడం వల్ల తేమ ఎక్కువ చేరుతుంది. దీంతో నెయ్యి పాడయ్యే ప్రమాదముంది. ఈ సమస్య కోసం ఒకటి కాదు రెండు పాత్రల్లో నెయ్యిని స్టోర్ చేయండి. ఒకటి చిన్నది, మరొకటి పెద్దది. ఎక్కువ నెయ్యిని పెద్ద జార్‌లో స్టోర్ చేయండి. ఇంట్లోకి వాడుకోవడం కోసం చిన్న జార్‌ని వాడితే మంచిది.

గమనిక:ఇది సోషల్ సమాచారం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, సంబంధిత నిపుణుల ప్రకారం ఈ వివరాలు అందించాం. వ్యక్తుల ఆరోగ్యాన్ని బట్టి ఫలితాలుంటాయి. వీటిని పాటించేముందు.. సంబంధిత నిపుణుడిని సంప్రదించడం శ్రేయస్కరం. అలాగే, హెల్తీ లైఫ్ స్టైల్, సరైన ఆహారం కూడా తీసుకోవడం మీ ఆరోగ్యానికి ఎంతో మేలు.

### ఎలాంటి వాటిలో స్టోర్ చేయాలి?



నెయ్యిని నిల్వ చేసే కంటైనర్ యొక్క పదార్థం కూడా చాలా ముఖ్యమైనది. ఎందుకంటే గాజు సీసాలో నెయ్యి ఎక్కువ కాలం నిల్వ ఉంటుంది. అదే మీరు ఫ్రీజర్‌లో నెయ్యి స్టోర్ చేస్తుంటే.. సేఫ్ ప్లాస్టిక్ కంటైనర్‌లను ఉపయోగించాలి. ఒకేసారి ఎక్కువ నెయ్యిని స్టాక్‌లో ఉంచుకోవాలనుకుంటే, గాజు కంటైనర్ బెస్ట్ ఆప్షన్. రోజువారీ ఉపయోగం కోసం స్టీల్ వాటిలో నెయ్యిని స్టోర్ చేసుకోవచ్చు.

### ఇవి కూడా ముఖ్యం..



- నెయ్యిని ప్రత్యక్షంగా సూర్యకాంతిలో పెట్టకండి. అలాగే, వేడివాటికి దూరంగా ఉంచండి. దీనికి బదులుగా చల్లని ప్రదేశాల్లో, చీకటి ఉన్న ప్రాంతాల్లో నిల్వ చేయండి.
- నెయ్యిని వాడేటప్పుడు శుభ్రమైన చెంచాను ఉపయోగించండి. మురికి ఉన్న చెంచా వాడితే నెయ్యి వాసన వస్తుందని నిపుణులు చెబుతున్నారు.
- అలాగే, నెయ్యిని చేతులతో తీయడం మానుకోండి. చేతులతో తీయడం వల్ల నెయ్యి పాడయ్యే ప్రమాదముంది.
- మార్కెట్లో కొనే నెయ్యికి ఎక్స్‌పైరీ డేట్ ఉంటుంది. ఈ డేట్ తర్వాత నెయ్యి వాడవద్దు.
- నెయ్యి నుంచి పుల్లటి వాసన, దుర్వాసన వస్తే అది పాడైపోయిందని అర్థం. అంతేకాకుండా నెయ్యి రంగు మారినా దానిని వాడకపోవడమే మంచిదంటున్నారు నిపుణులు.